తాటికొండలో మాజీ మంత్రి, ఎంపీ పూజలు



పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె, మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, ఏప్రిల్ 28: మండలంలోని తాటికొండ గ్రామంలో పోచమ్మ విగ్రహం, నాబిశిలా ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాచాలలో..

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 28: అడ్డాకుల మండలం రాచాలలో ఆదివారం నూతన విగ్రహ ప్రతిష్ఠాపన, పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులైన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

తాళ్లగడ్డలో..

మూసాపేట, ఏప్రిల్ 28 : మండలంలోని జానంపేట పరిధిలోని తాళ్లగడ్డ గ్రామంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న నూతన విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమంలో ఆదివారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆంజనేయస్వామి ఆలయంలో నూతన విగ్రహం, ఆలయ ధ్వజ, శిఖర ప్రతిష్ఠానతో పాటు శివాలయంలో నూతన శివలింగం, గణపతి, నవగ్రహ, నాగదేవతల నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన, పూజలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి అధిక నిధులు

హన్వాడ, ఏప్రిల్ 28: కేసీఆర్ సర్కారు హయాంలో దేవాలయాల కోసం అధికంగా నిధులు మంజూరు చేశామని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ప్రతి గ్రామంలో ఆలయాల నిర్మాణం కోసం రూ.లక్షల నిధులు మంజూరు చేశానన్నారు. ఆదివారం మండలంలోని కొనగట్టుపల్లిలో ఆయన బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయనిర్మల, రమణా రెడ్డి, ఎంపీపీ బాలరాజు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే స్కాంలే : డీకే అరుణ



నవాబ్‌పేటలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి డీకే అరుణ

నవాబ్‌పేట, ఏప్రిల్ 28 : ప్రజలు కాంగ్రెస్ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు, హామీలు నమ్మి ఓటేస్తే దేశం అంతా స్కాంల మయంగా మారుతుందని మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, దేశ భద్రత, ప్రజల క్షేమం బీజేపీతోనే సాధ్యం అని అందుకే బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్, శ్రీనివాస్‌గౌడ్, బాలాస్వామి తదితరులు పాల్గొన్నారు.

బంగారు పతకం సాధించిన క్రీడాకారుడు

బంగారు పతకం సాధించిన బసంత్

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 28: సూర్యపేట జిల్లాలో ఆదివారం జరిగిన 3వ మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ చాంపియన్ షిప్ పోటీల్లో అండర్ 14 బాలుర విభాగంలో 600 మీటర్ల పరుగుపందెం పోటీల్లో పేట జిల్లాకు చెందిన బసంత్ బంగారు పతకం సాధించారని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ తెలిపారు. అదేవిధంగా ఉమెన్స్ విభాగంలో 100మీటర్ల పరుగు పందెంలో శ్రీలత కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందునామాజీ, కోశాధికారి అంబ్రేష్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సిములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్, కోచ్ శ్రీలత అభినందించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జడ్చర్లలో సమావేశమైన 2003-04 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు

జడ్చర్ల, ఏప్రిల్ 28 : జడ్చర్లలోని నాగార్జున ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జడ్చర్లలోని హిమాలయ హోటల్‌లో 2003-04 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు అందరూ ఒక్కచోట కలిశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిస్తూ తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అదేవిధంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం పూర్వవిద్యార్థి జడ్చర్ల మున్సిపల్ కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మిత్ర బృందం ఉపాధ్యాయుడు జంగయ్యకు రూ.20వేల సాయాన్ని అందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

నేను అనగా మహ్మద్ ముజిన్ ఉల్ అలి తండ్రి మహ్మద్ షఫీ ఉలాలి, , వయస్సు 57 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, హాజీపూర్, మహబూబ్‌నగర్ జిల్లా, తేది:24-04-2024 రోజున ఇంటి నుండి ఆటోలో వెళ్ళుతుండగా 1టౌన్ పోలీస్ స్టేషన్ వెళ్ళే దారిలో నా ప్రాపర్టీ ఒరిజినల్ డాక్యుమెంట్ నెం. 1498/1985 పడిపోయినది. కావున దయచేసి ఎవరికైన దొరికినచో ఈ క్రింది నంబరును సంప్రదించగలరు.
Cell: 9490585806

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రశాంతంగా బీసీ గురుకుల ప్రవేశపరీక్ష

- మహబూబ్‌నగర్ జిల్లాలో 2,755 మందికి గానూ 2,451 మంది విద్యార్థులు హాజరు
- నారాయణపేట జిల్లాలో 1008కి గానూ 893 మంది హాజరు
- రెండు జిల్లాల్లో 419 మంది గైర్హాజరు

నారాయణపేటలో ఓ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల హాల్‌టికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

పాలమూరు,ఏప్రిల్ 28 : మహబూబ్‌నగర్‌లో ఆదివారం 12 పరీక్షా కేంద్రాల్లో తెలంగాణ మహాత్మాజ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హైదరాబాద్ సెట్ 2024 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ పర్యవేక్షించారు. రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలకు 1,908 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 1,696 మంది హాజరయ్యారు. 212 మంది గైర్హాజరయ్యారు. రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలకు 847 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 755 మంది హాజరుకాగా 92మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,755 మందికి 2,451 మంది హాజరు కాగా, 304మంది గైర్హాజరయ్యారు. 88.9 శాతం హాజరు నమోదైంది. కార్యక్రమంలో ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ భగవంతయ్య, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నారాయణపేట జిల్లాలో

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 28 : మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల కళాశాల లోప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పేట జిల్లాలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా 1,008 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా, 893 మంది పరీక్ష రాశారు. 115 మంది గైర్హాజరయ్యారని డీఈవో అబ్దుల్ గని, పరీక్షల కన్వీనర్ సుగుణశ్రీ తెలిపారు. పరీక్షా కేంద్రాలను పరీక్షల విభాగం అధికారి రమేశ్‌బెట్టి పరిశీలించారు. మొత్తంగా రెండు జిల్లాలో పరీక్ష లు సవ్యంగా సాగినట్లు అధికారులు తెలిపారు.

మహబూబ్‌నగర్‌లో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈవో రవీందర్ తదితరులు

బీజేపీ వస్తే రిజర్వేషన్ల తొలగింపు ఖాయం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర, ఏప్రిల్ 28: ఈసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీల రిజర్వేషన్లను తొలగించడం ఖాయమని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలలోని జీన్గరాల, బస్వాయిపల్లి, లక్ష్మీపల్లి, హజిలాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద, కార్పొరేట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే దేశానికి, దేశ సంపదకు రక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అంజల్‌రెడ్డి, అరవిందర్‌కుమార్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, సాయన్న, విక్రవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చల్లాకు మద్దతుగా ప్రచారం

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఏప్రిల్ 28: కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లాకు మద్దతుగా ఆదివారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కౌకుంట్ల మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అరవింద్ కుమార్‌రెడ్డి, కిషన్‌రావు, రాఘవేందర్‌రెడ్డి, నరేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

బీసీలను కించపర్చిన రేవంత్‌కు బుద్ధి చెప్పాలి



ధన్వాడలో మాట్లాడుతున్న బాబయ్య

ధన్వాడ, ఏప్రిల్ 28: కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం అయిన రేవంత్‌రెడ్డి గతంలో రెడ్డీలకు తప్పా బీసీలకు రాష్ట్రాన్ని పాలించడం చేతకాదని కించపరిచిన మాటలను బీసీలంతా గుర్తుంచుకొని తగిన బుద్ధి చెప్పాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య అన్నారు. బీసీలను అవమానించిన వ్యక్తి నేడు, మంత్రి పదవిని ఎర వేసి గెలవాలని చూస్తున్నారని, మోసపూరిత హామీలను బీసీలంతా గుర్తించాలన్నారు. ఆదివారం ధన్వాడ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వోబీసీ సామాజిక సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను మరిచిందని, ఆరుగ్యారెంటీల అమలు పక్కదారి పట్టిందని చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి డీకే అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించేందుకు బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ సీనియర్ నాయకుడు నామాజీ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసి కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలు కాపాడిన ఘనత ప్రధాన మంత్రిదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు మాట్లాడడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో కేవీయన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్ గౌడ్, జెడ్పీటీసీ విమలాదేవి, లక్ష్మీ శ్యాంసుందర్‌గౌడ్, రామచంద్రయ్య, వాకిటి మల్లేశ్, సోమశేఖర్‌గౌడ్, రఘువీర్ యాదవ్, నర్సింహులుయాదవ్, మాకం సు రేందర్, శివరాజ్, విక్రమ్‌రాజు మాట్లాడారు.

బీరప్పకు ఎమ్మెల్యే పూజలు

మహ్మదాబాద్, ఏప్రిల్ 28: మండల పరిధిలోని వెంకటరెడ్డిపల్లిలో బీరప్ప జాతర మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. గొల్లకురుమలు తమ ఆరాధ్య దైవం బీరప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం బోనాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బీరప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు కేఎం.నారాయణ, కమతం శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీరప్ప జాతరలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

'తరగతులు నిర్వహించొద్దు'

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 28: పేట జిల్లాలోని పలుప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేట డీఈవో అబ్దుల్‌గని ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ పలు పాఠశాలల్లో తరగతులు నిర్వహించడం తగదని, అలాంటి పాఠశాలపై ఎంఈవోలు పర్యవేక్షణ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ముదిరాజ్ నాయకుల ప్రచారం

ఊట్కూర్, ఏప్రిల్ 28: మహబూబ్‌నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహులు ముదిరాజ్, రవికుమార్, వెంకటప్ప, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్‌సుమన్

- జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్‌సుమన్

పాలమూరు, ఏప్రిల్ 28 : మహబూబ్‌నగర్‌లోని అపార్ట్‌మెంట్‌లో ఎన్నికల ప్రక్రియలో భాగంగా స్వీప్ ఓటింగ్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జిల్లా స్వీప్ నోడల్ అధికారి డా.శ్రీధర్‌సుమన్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ప్రత్యేక సమావేశం నిర్వహించామన్నారు. అదేవిధంగా అపార్ట్‌మెంట్ గృహ సముదాయ పౌరులకు భారత ప్రభుత్వం ఓటింగ్ కోసం కల్పిస్తున్న ప్రత్యేక సదుపాయాలను వివరించారు. అపార్ట్‌మెంట్ పౌరులచే ఓటింగ్ ప్రతిజ్ఞ చేయించారు. 18ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఓటరు చైతన్యం కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం నవ యువకులు, స్త్రీ, పురుషులు, వృద్ధులు, వికలాంగుల కొరకు పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఎన్నికలను పండుగ వాతావరణంలో నిర్వహించడానికి మోడల్ పోలింగ్ స్టేషన్‌లో టెంట్లు, షామియానాలు, రంగురంగుల బెలూన్లు, కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ బిల్డర్స్ రమణ, రాజేందర్ గౌడ్, ఎన్నికల డిప్యూటీ తాసీల్దార్ అనిల్, మసూం బాబా, సాధిక్, స్థానిక ఓటర్లు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి సామగ్రి వితరణ

నారాయణపేట రూరల్, ఏప్రిల్ 28: పేట జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమానికి కీ.శే.నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య శకుంతల, కుటుంబ సభ్యులు వంట సామగ్రిని ఆదివారం సాయంత్రం నిర్వాహకులకు అందజేశారు. సుమారు రూ.10 వేలు విలువ చేసే సామగ్రిని అందజేయడంపై నిర్వాహకురాలు అనిత శకుంతల కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నారాయణపేటలోని వృద్ధాశ్రమానికి సామగ్రిని అందజేస్తున్న శకుంతల కుటుంబసభ్యులు

విద్యార్థులకు వేసవి శిక్షణ ప్రారంభం

జడ్చర్లలో దయానంద విద్యామందిర్‌లో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న బాద్మి శివకుమార్

జడ్చర్ల, ఏప్రిల్ 28 : జడ్చర్ల మున్సిపాలిటీలోని దయానంద విద్యామందిర్ పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ ఆదివారం ప్రారంభించారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలపై వారం రోజుల పాటు హర్యానకు చెందిన వేదసింధు, వేద విద్యాంసులు కరణ్‌సింగ్ అభినవ్ శిక్షకులచే విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యసమాజం అధ్యక్షుడు నర్సిములు, మంత్రి రాజేశ్వర్, విజయకుమార్, కృష్ణయ్య, అశోక్, విజయలక్ష్మి, ఈశ్వర్, జనార్దన్, ఆంజనేయులు, రాములు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి



సూరారంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

రాజాపూర్, ఏప్రిల్ 28 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఉమ్మడి రాజాపూర్-బాలానగర్ మండలం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం బాలానగర్ మండలంలోని మోతీఘన పూర్, సూరారం, మేడిగడ్డతండా, ఈదమ్మగడ్డతండా, గంగాధర్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర

మహబూబ్ నగర్ అర్బన్, ఏప్రిల్ 28: దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నదని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. పదేళ్లలో అధికారంలో ఉండి దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నదని విమర్శించారు. టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ పదేండ్లలో బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ, గిరిజనులకు చేసిందేమీలేదన్నారు. అయోధ్య రామమందిరం ప్రతిష్ఠకు, పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని పిలువకుండా అవమానించారని అన్నారు. గిరిజనులు, ఆదివాసీలు అధిక సంఖ్యలో ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్, బీసీ కార్పొరేషన్ చైర్మన్‌లు ఒబేదుల్లా కొత్వాల్, శ్రీకాంత్‌గౌడ్, బెనహర్, ఆదివాసీ సంఘం జిల్లా అధ్యక్షుడు లింగంనాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి : యెన్నం



ప్రజలతో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ, ఏప్రిల్ 28 : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని దాచక్‌పల్లి, వెంకటమ్మకుంటతండా, దయ్యాలమర్రితండా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్, నాయకులు సురేందర్‌రెడ్డి, ఎన్‌పీ వెంకటేశ్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

పాలమూరు, ఏప్రిల్ 28 : తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రముఖులు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన స్మారకార్థం వారి శత జయంతి సందర్భంగా 100 రూపాయల కరెన్సీని ఆర్‌బీఐ ముద్రించిందన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పురపాలక చైర్మన్ ఆనంద్‌గౌడ్‌తో కలిసి రూ.100 ఎన్టీఆర్ కరెన్సీని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటయ్య, మురళి, యాదయ్య, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, ఏప్రిల్ 28: మక్తల్ పట్టణం కేశవనగర్‌కు చెందిన బైని హనుమంతు అతని భార్య బైని లక్ష్మీ రెండ్రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడి, దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందారు. ఈ విషయం తెలియడంతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బాధిత కుటుంబానికి వెళ్లి పార్థివదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

నేడు డయల్ యువర్ డీఎం

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 28: నారాయణపేట ఆర్టీసీ డిపోలో సోమవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ లక్ష్మీసుధ తెలిపారు. పేట పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు ఫోన్ ద్వారా తమ సమస్యలు, సలహాలను తెలియజేయాలని కోరారు. సెల్ నెంబర్ 73828 26293కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

- ఉద్యమ నాయకురాలు లలిత ముదిరాజ్

మక్తల్ టౌన్, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని తెలంగాణ ఉద్యమ నాయకురాలు లలిత ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణను దేశానికే తలమానికంగా మార్చిన ఘనత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. ఆ పార్టీకి బుద్ధి చెప్పాలంటే ప్రజలు కారు గుర్తుకు ఓటేసి ఎంపీగా భారీ మెజార్టీతో మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలన్నారు.

'చెట్ల నరికివేతను అరికట్టాలి'

ఊట్కూర్, ఏప్రిల్ 28: మండలంలో చెట్ల నరికివేతను అరికట్టి వాల్టా చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా సమన్వయకర్త బిజ్వారం మహేశ్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిజ్వారం, పులిమామిడి గ్రామాల్లో నిబంధనలను అతిక్రమించి వ్యాపారులు చెట్ల నరికివేతకు పాల్పడుతున్నప్పటికీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చెట్లను నరికి కలప అక్రమ వ్యాపారం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించి అడవులను సంరక్షించాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఊట్కూర్, ఏప్రిల్ 28: మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ శ్రావణ్‌కుమార్ అన్నారు. మండలంలోని 51 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఆదివారం బీ